# శ్రీ షిరిడీ సాయిబాబా హారతులు

# (తెలుగులో)

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్
Regd. 192/2019

## శ్రీ సాయిబాబా కాకడ హారతి

## (SHRI SAIBABA KAKADA HAARATHI)

శ్రీ సత్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కీ జై

కరములు మోడ్చి నీ సన్నిధిలో సాయి గురుదేవ విన్నపాలె వినుపింతుమయ పండరినాథ

తెలియగ లేని భక్తి ప్రపత్తుల తెలియగ జేసి కరుణను యేలి కృపతోచూడుము సద్గురు రాయ

అనంతమగు నీ సేవ చేయగ ఆర్తిగ వేడితిమి ఆపద్భాందవ అల్పులమయ్య అవలోకించకయ

భక్త తుకారామ్ వేడిన వేదన వింటివిగా స్వామి మన్నన చేసి మా బంధములను త్రెంచుము దేవ

లెమ్ము పాండురంగ ప్రభాత సమయమ్మాయెగా వైష్ణవ భక్తులు వరుసలు తీరి ముందుగ నిలిచారు

సురవర గణమె నిలిచె మహాద్వార పర్యంతమ్ గరుడ స్తంభం నుండె కొలిచేరు ఆద్యంతమ్
నారద తుంబుర శుకశనకాదులు వేచిరి నీకోసమ్ మధుర గానముల మేలుకొలుప కాచిరి నీకోసమ్
భక్తశ్రేష్ఠుడు నామదేవుడు అరుదెంచెను పాడ సేవించగ నీ పదముల వ్రాల జనాభా ఇదేచే
లెమ్ము లెమ్ము శ్రీ సాయనాథ నీ చరణమంటనిమ్ము భవతాపములను హరియించె ఆ పదములంటనిమ్ము

మోహాంబుధిలో తిరిగే జీవుల దారిచూపు చరణమ్ పాపనివారణ పరిహారమ్ముకు పరమపదమె చరణమ్
ఎన్ని జన్మల పుణ్యఫలము నీ పదములంటు తరుణమ్ కూడదయ్య ఇక జన్మమాకిల నీదు చరణుశరణమ్
ఓం సాయినాధ మహరాజ భవతినిరనాశకరవి అజ్ఞానాంధకారమణచి వెలుగు నింపుమాహరి నీదుమహిమ వర్ణింపమాతరమా దేవదేవ మరి ఉనికిని తెలిపె మహిమాన్వితమె నీదు చరణ కమలమ్ భవతాపములను హరియించె అ పదమె మాకు శరణమ్
లెమ్ము లెమ్ము శ్రీ సాయనాథ నీ చరణమంటనిమ్ము భవతాపములను హరియించె ఆ పదములంటనిమ్ము

భక్తిగనిలిచిరి నీముంగిటయే భక్తకోటి అంత జ్ఞానయోగుని దర్శనమ్ముకై సర్వప్రాణియంత

దివ్యధాముని కరుణరాముని కనగ వేచిరంత దర్శనమ్ముతో పరవశించగా సకల భువనమంత

పరమై వెలసినావె దీనబంధు రమాకాంత పాహి పాహి పరంధామ పాహిమామ్ పండరీశ

మధురనామ కలియుగేశ పాహిమామ్ సాయినాథ

జయతు జయతు చిద్విలాస జయతు సాయిరామ

బ్రహ్మ పాదమె ముక్తిమార్గమె నీదుపాదయుగళమ్

లెమ్ము లెమ్ము శ్రీ సాయనాథ నీ చరణమంటనిమ్ము భవతాపములను హరియించె ఆ పదములంటనిమ్ము

లెమ్ము పాండురంగ లెమ్ము దర్శనమౌ ఫలమిమ్ము

అరుణమ్మాయె ఆకాశమె నిదురలేచి రమ్ము

సాధు పుంగవులు మునివరేణ్యులె వేచి నిలిచినారు

శయన సుఃఖమునె వదలి చూపుమా శుభకరవదనమునే

రంగ మండపమ్ మహాద్వారమున ఎదురుతెన్నులె చూసి

నిన్ను గాంచగా మా మది ఊగె దర్శనమీయవయ

అమ్మా రుక్మిణి కనవమ్మా నీ ప్రేమమీదుగా మమ్ము

విఠలరూపుని దర్శనమొసగె భాగ్యమ్మును ఇమ్ము

గరుఢ్మంతుడు ఆంజనేయుడె ఎదురులు చూసేరు

సురలోకపు ఘణదేవులంత కొలువై వేచారు
హారతిలివ్వగ భక్తిగ నిలిచె సర్వలోకమంత
కాకడ హారతి పాడగ వేచిరి విష్ణుదాసునామా
పంచహారతుల హారతులివ్వరె ఘనముగ సాయికి
రండి రండి జయ సాయికి సేయ కాకడ హారతి
స్థిలచిత్తములతొ ధ్యానము చేసె వైభవ హారతి
కృష్ణనాథునకు దత్తసాయికి మనసుల హారతి
కాకడ హారతి గైకొనుమయ్య సాయినాథ దేవ చిన్మయరూప
చేకొనుమయ్య నీదు జనుల సేవ

కామక్రోధమదమత్సరంబులె వత్తిగ మలచితిమి
వైరాగ్యమనె నేతిని తడిపి శుద్ధిగ చేసితిమి
సాయిభక్తినే జ్వాలగ చేసి వెలిగించగ చూడ
సాయిసద్గురుని విశ్వరూపమె సాక్షాత్కరించె కనుల
తత్త్వసారమె వేదరూపమె సాయిసర్వరూపమ్
చిన్మయరూప చేకొనుమయ్య నీదు జనుల సేవ
కాకడ హారతి గైకొనుమయ్య సాయినాథ దేవ చిన్మయరూప
చేకొనుమయ్య నీదు జనుల సేవ

భూమ్యాకాశము వ్యాపించితివో హృదయకమలవాస
దత్తరూపమై వెలుగుచుంటివో షిరిడీ పురవాస

నీవే దైవము నీవే సర్వము నీవే జీవమయ
ఆపదలందె దయమున కాచి అక్కునచేర్తువయ
ఎన్నగ తరమా వేల్పులకైన నీ లీలల మహిమ
చిన్మయరూప చేకొనుమయ్య నీదు జనుల సేవ
కాకడ హారతి గైకొనుమయ్య సాయినాథ దేవ చిన్మయరూప చేకొనుమయ్య నీదు జనుల సేవ

నీ యశ కీర్తులు దుండుగులై మామోగెను విశ్వమున
పావన చరితుని పరంథామగన షిరిడి చేరె జనులె
నీ వచనామృత సారమునోకి దేహభ్రాంతి వీడె
వదలె మనసున దురభిమానమె పదములంటె నేడె
కృపను జూపి కరుణించరావయ దాసులమేమయ్య
చిన్మయరూప చేకొనుమయ్య నీదు జనుల సేవ
కాకడ హారతి గైకొనుమయ్య సాయినాథ దేవ చిన్మయరూప చేకొనుమయ్య నీదు జనుల సేవ

భక్తిభావపు జ్యోతియె ఈ కాకడ జ్యోతి
పంచప్రాణములు నిండియున్న జీవమీజ్యోతి
చేకొనుమయ్య ఈ హారతి పండరినాథ సాయిసద్గురునాథ
కరములు చాచి శరణంటిమయ నీపదపద్మముల
నీదు మహిమలు వర్ణింపగ లేరంతవారైన

నిను దర్శించగ తొలగునయ ఏ పాతకమైన
రాయిరఘుమ వాయి చేరి ఇరువంకల నిలిచి
మయూరపించపు చామరములతో వీచుటకై నిలిచె
తుకారాముడె దీపముపట్టి ప్రణమిల్లుతుపాడె
పాండురంగడు విఠలేశ్వరుడు శోభిల్లగ నిలిచె
రండి సాధుభక్తులారా పుణ్యమౌరండి ప్రాణమునిలిచిన కొలువగలేము ఆ పరమాత్ముడనే
ఇటుకపైన నిలిచేను దేవుడె దర్శింతము రండి విఠలదేవుని పాదకమలము ప్రార్థించగ రండి
చేరగరండి దేవళమందున సాయిని చూడగనే
సర్వపాపములు పరిహరించు ఆ కాకడ హారతిలో
రుక్మిణి ప్రియునకు నివేదించగ వెన్నలు ఇచ్చెదము
ఆలసించిన దోషము కలుగును స్వామి నివేదనకు
మ్రోగుచుండెగ ద్వారమందున భజంత్రీల హోరు
పంచప్రాణముల కాకడ హారతి ప్రజ్వరిల్లె చూడు
శంఖనాదముల సింహభేరులె దిక్కులెల్లమ్రోగ
వందనమ్మయ వందనమిదిగో పాండురంగనీకు
సాయినాథగురు తల్లివినీవె ఆశ్రయమీయవె తండ్రివినీపై
దత్తరాజగురు దైవమునీవె ఆశ్రయమీయవె తండ్రివినీపై
సాయినాథగురు సర్వమునీవె దత్తరాజగురు సద్గురునీవె ఆశ్రయమీయవె తండ్రివినీపై

శ్రీసత్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్ కీ జై

ప్రభాతమాయె శుభమ్ముగ రవి ప్రభాకరుదయించె
స్మరించి గురువుని పదమ్ములంటిన కలిదరిరాదాయె
జోడించి కరధ్వజమ్ము భక్తిగ సలుపగురు ప్రార్ధన
సమర్ధసద్గురువా సాయినాథుడె మనోవాంఛతీర్చు

చీకటిబాపును భానుడె గురువుబాపు అజ్ఞానమె
కాని గురవుకి సాటిరాడుగ సూర్యదేవుడెపుడు
చీకటి మరల వచ్చును తిరిగిగాదు అజ్ఞానము
సమర్ధగురువా సాయినాథుడె మనోవాంచతీర్చు

రవి అరుదెంచిన పటాపంచలౌ అంధకారమం
గురుకృపతాకిన దుష్కృత్యములె అంతరించునంత
పదలిపోవుగా పాదమంటగ దురితమ్ములె అంత
సమర్ధగురువా సాయినాథుడె మనోవాంచతీర్చు

త్రిమూర్తి రూపమె సాయినాథునిగ అవతరించె భువిలో
జీవులనిలలో ఉద్ధరించగ తలచె సాయి మదిలో
అనంతమయమౌ మహిమరూపమె సాయి సద్గురుండు
సమర్ధగురువా సాయినాథుడె మనోవాంచతీర్చు

సమాధినొదిలి మసీదు చేర రమ్ము సాయినాథ
మధురవచనముల ఊరడించ మము తిరిగి సాయినాథ
అఖిల పాపముల బాపగనిలిచె నిఖిల జనావనుడె
సమర్ధగురువా సాయినాథుడె మనోవాంచతీర్చు
ఆహా ఎంతటి భాగ్యము కనులె తెరచె స్వామి
ఆశ్రితవదనుడె తాసై ఆపదలను తీర్చగ
ఇంతటి ఉపకారి ఈ జగతిన వేరే లేరుగ
సమర్ధగురువా సాయినాథుడె మనోవాంచతీర్చు
ఎంతటి జ్ఞానైన గురుదేవుల కృపయేలేకున్న
వ్యర్ధము సుమ్మా జీవించగ ఈ ధరిలో బ్రతికున్న
గురుపదచరణమ్మె భవ శరణం తిరుగేలేదన్న
సమర్ధగురువా సాయినాథుడె మనోవాంచతీర్చు
హృదయమందున నిలిచియుండుమా స్వామిసాయినాథ
సమస్తజగమె గురుస్వరూపమని తెలియచూపరాద
సద్గుణమ్ముతో సాగిపోవు సద్బుద్ధిని మాకిమ్మ
సమర్ధసద్గురుసాయినాథ నిను చేరుదారినిమ్మ
ప్రభాత సమయంలో ఎవరయితే భక్తిశ్రద్ధలతో ఈ అష్టకాన్ని పఠించెదరో వారి భ్రమలు తొలగి మహత్తరమయిన మనశ్శాంతి పొంది సాయి కృపాకటాక్షవీక్షణాలు కలిగి సుఃఖజీవనులగుదురు

# శ్రీ సాయిబాబా మధ్యాహ్న హారతి

# (SHRI SAIBABA MADHYAHNA HAARATHI)

శ్రీ సత్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్ కీ జై

చేకొనుమా పంచారతి సాయి బాబా నీకే హారతి

ఈయగ హారతి రారే సాయి బాబాకే హారతి

భక్తులార రారండి కలసి ఇవ్వగ సాయికి హారతి

సాయిరామాధవ స్వామి నీకే హారతి

నిశ్చలమున మనసుంచి మదిని ధ్యానించే మంత్రమ్

సాయిరాముని స్మరణమ్ సర్వజీవాధారమె మంత్రమ్

కృష్ణనాథ దత్తసాయి మా చిత్తము నీదోయి

స్వామి సాయినాథ స్వామి మా సర్వము నీవోయి

హారతి సాయిబాబా

సౌఖ్యదాత మా దేవ శరణమయ్యా స్వామి

భక్త దాసా వికాసా దేవా లోకేశ

హారతి సాయిబాబా

కామక్రోధమొదిలించు సత్యమేదో వచించు

ముముక్ష మానవుల వసియించేవు రంగ నీవే శ్రీరంగ

హారతి సాయిబాబా

భావన ఏదైతే అదే అనుగ్రహించె దయాధనా సాయి

ఇది ఏమి మాయ ఇది నీ మాయ

హారతి సాయిబాబా

స్వామి సాయి నామమే సుఖః సంతోష తీరమ్

అనాధ జీవులకే అదె ఆశ్రయసదనమ్ ఆనంద సదనమ్

హారతి సాయిబాబా

కలియుగ అవతార పరబ్రహ్మోవతార అవధరించినావయ్య

ఇల దత్తస్వరూప సాయి స్వరూప

హారతి సాయిబాబా

ప్రియమాయె గురువారమ్ పర్వదినమాయె భక్తుల ప్రభుపదసేవలలో

భవభయములు బాపగ నీవే బాసట

హారతి సాయిబాబా

కోరము ఏ వరమూ నీ పదసేవ తప్ప

ఆ అభయముమీద స్వామి సాయిస్వరూప ప్రేమస్వరూప

హారతి సాయిబాబా

దీనుల మము దయతో పాలింపుము దేవ

ఆశ్రిత వదనుడపై ఆలింపుము దేవ మమ్ముల బ్రోవ

హారతి సాయిబాబా

సౌఖ్యదాత మా దేవ శరణమయ్యా స్వామి
భక్త దాసా వికాసా దేవా లోకేశ
హారతి సాయిబాబా

జయదేవ జయదేవ దత్త అవధూత ఓ సాయి అవధూత
శిరమొంచి పదమంటెదమయ్యా నీ చెంత

జయదేవ జయదేవ ధర్మము నిలకావగనే అవతారము దాల్చి
నాస్తికులను సైతము తన ఆస్తికులుగ జేసె
నీలీలు సాగె ఎన్నెన్నో రూపాలై దీనులను కాచేనిక సంకటములు బాపి
జయదేవ జయదేవ దత్త అవధూత ఓ సాయి అవధూత
శిరమొంచి పదమంటెదమయ్యా నీ చెంత

జయదేవ జయదేవ యవన రూపమున మాకు దర్శనమే ఇచ్చి
సంశయముల పిడదీసి సాగిల పడవేసి
మూఢులను కరుణించి తరియింపగజేసి
మోవిన వంశీ జన్మడ లోకము పాలించె
జయదేవ జయదేవ దత్త అవధూత ఓ సాయి అవధూత
శిరమొంచి పదమంటెదమయ్యా నీ చెంత
జయదేవ జయదేవ భేధములెంచక హిందు ముస్లీమ్ ఒకటంటు
నరులంత ఒకటేయని పరభేధము వలదంటు

పలువురిని ఒకపరినే చూసేవుగ స్వామి

పరమాత్మవు నీపై సర్వమ్ముకు సాయి>br> జయదేవ జయదేవ దత్త అవధూత ఓ సాయి అవధూత

శిరమొంచి పదమంటెదమయ్యా నీ చెంత

జయదేవ జయదేవ దేవా సాయీనాథ వందనము స్వామి

మాయామోహమునుండి మరలించుము మమ్ము

సంకటములనెల్ల నీ కృపతో తొలగించి

సేవించే భాగ్యమ్మును శక్తిని మాకిమ్మ

జయదేవ జయదేవ దత్త అవధూత ఓ సాయి అవధూత

శిరమొంచి పదమంటెదమయ్యా నీ చెంత

జయదేవ జయదేవ శిరిడి మా పండరీపురమ్ సాయిబాబా రమావరుడు

బాబా రమావరుడు సాయిబాబా రమావరుడు

శుద్ధభక్తియె చంద్రభాగ భావరూపుడే పుండరీకుడు

పుండరీకునీ భాగ నా భావరూపమె కాగ

రండు రండి భక్తుల్లార చేయగ సాయికి వందనమ్

సాయికి వందనమనరె స్వామి సాయికి వందనమనరె

పరుగునచేరి కావుము తండ్రి పతిత జనులను బ్రోవుము తండ్రి

పరుగునచేరి కావుము తండ్రి పతిత జనులను బ్రోవుము తండ్రి

సాయికి సాష్టాంగ వందనము పావనమూర్తికి వందనము

పండరినాథ వందనము జయ జయ సాయికి వందనము

త్వమేవమాతాచ పితాత్వమేవ త్వమేవ బంధుచ్య సఖత్వమేవ

త్వమేవవిద్యా దర్యంత్వమేవ త్వమేవ సర్వమ్ మమదేవ దేవ

సాయేనవాచ మనసేంద్రియైవ ఉద్యాత్మనావ ప్రకృతి స్వభావ

తరీనియద్యత్ సకలమ్ పరస్మయ్ నారాయణాయైచి సమర్పయామి

అచ్యుతమ్ కేశవమ్ రామనారాయణమ్ కృష్ణ దామోదరమ్ వాసుదేవంభని

శ్రీధరమ్ మాధవమ్ గోపికా వల్లభమ్ జానకీ నాయకమ్ రామచంద్రమ్ భజే

హరే రామ హరే రామ రామ రామ హరే హరే

హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే

హరిహి ఓం గురుదేవదత్త హరిహి ఓం



# శ్రీ సాయిబాబా ధూప్ హారతి

## SHRI SAIBABA DHOOP HAARATHI

## (SANDHYA AARATHI)

సౌఖ్య దతామదేవ శరణమయ్య స్వామి
భక్త దాసా వికాసా దేవా లోకేశ
హారతి సాయిబాబా

కామక్రోధమొదిలించు సత్యమేదోవచించు
ముముక్షమానవుల వసియించేవు రంగ నీవే శ్రీ రంగ
హారతి సాయిబాబా

భావన ఏదైతే అదే అనుగ్రహించె
దయాధనా సాయి
ఇది ఏమి మాయ ఇది నీ మాయ
హారతి సాయిబాబా

స్వామి సాయి నామమే
సుఃఖ సంతోష తీరం
అనాథ జీవులకె అదె ఆశ్రయ సదనమ్ ఆనంద సదనమ్
హారతి సాయిబాబా

కలియుగ అవతార పద బ్రహ్మావతార
అవథరించినావయ్య ఇల దత్తాస్వరూప
సాయి స్వరూప ప్రేమ స్వరూప
హారతి సాయిబాబా

ప్రియమాయె గురువారమ్ పర్వదినమాయె భక్తుల
ప్రభుపద సేవలలో భవభయములు బాపగ నివే బాసట
హారతి సాయిబాబా

కోరము ఏ వరము నీ పదసేవ తప్ప ఆ అభయము మీద
స్వామి సాయి స్వరూప ప్రేమ స్వరూప
హారతి సాయిబాబా

దీనుల మము దయతో పాలింపుము దేవ
ఆశ్రిత వదనుడపై ఆలింపుము దేవ మమ్ముల బ్రోవ
హారతి సాయిబాబా

సౌఖ్య దతామదేవ శరణమయ్య స్వామి
భక్త దాసా వికాసా దేవా లోకేశ
హారతి సాయిబాబా

శిరిడి మా పండరీపురమ్ సాయిబాబా రమావరుడు
బాబా రమావరుడు సాయిబాబా రమావరుడు
శుద్ధభక్తియె చంద్రభాగ భావరూపుడే పుండరీకుడు

పుండరీకునీ భాగ నా భావరూపమె కాగ
రండి రండి భక్తుల్లార చేయగ సాయికి వందనమ్
సాయికి వందనమనరె స్వామి సాయికి వందనమనరె
పరుగునజేరి కావుము తండ్రి పతిత జనులను బ్రోవుము తండ్రి
పరుగునజేరి కావుము తండ్రి పతిత జనులను బ్రోవుము తండ్రి
సాయికి సాష్టాంగ వందనము పావనమూర్తికి వందనము
పండరినాథ వందనము జయ జయ సాయికి వందనము
త్వమేవమాతాచ పితాత్వమేవ త్వమేవ బంధుచ్య సఖత్వమేవ
త్వమేవవిద్యా దర్యంత్వమేవ త్వమేవ సర్వమ్ మమదేవ దేవ
సాయేనవాచ మనసేంద్రియైవ ఉద్యాత్మనావ ప్రకృతి స్వభావ
తరోనియద్యత్ సకలమ్ పరస్మయ్ నారాయణాయైచి సమర్పయామి
అచ్యుతమ్ కేశవమ్ రామనారాయణమ్ కృష్ణ దామోదరమ్ వాసుదేవంభని
శ్రీధరమ్ మాధవమ్ గోపికా వల్లభమ్ జానకీ నాయకమ్ రామచంద్రమ్ భజే
హరే రామ హరే రామ రామ రామ హరే హరే
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరిహి ఓం గురుదేవదత్త

# శ్రీ సాయిబాబా షేజ్ హారతి

# ( SHRI SAIBABA SHEJ HAARATHI )

చేకొనవయ్య హారతులివిగో సద్గురునాథ స్వామి సాయినాథ
పంచతత్త్వముల హారతులివిగో పండరినాథ
నిరాకారమౌ దైవముమాకై రూపముదాల్చె బాబా రూపముదాల్చె

విశ్వరూపమై సర్వమంతట సాయిగ మారే
చేకొనవయ్య హారతులివిగో సద్గురునాథ స్వామి సాయినాథ
పంచతత్త్వముల హారతులివిగో పండరినాథ

సత్త్వరజోస్తమోగుణమ్ములె
మాయాశృజనములె బాబా మాయాశృజనములె
మాయలలోని మర్మములేవో తెలియును నీకే
చేకొనవయ్య హారతులివిగో సద్గురునాథ స్వామి సాయినాథ
పంచతత్త్వముల హారతులివిగో పండరినాథ

సప్తసాగరములె మీ ఆటలస్థానములాయె బాబా స్థానములాయె
ఆడుచుంటివట అనంతమౌనీ లీలలతోటి
చేకొనవయ్య హారతులివిగో సద్గురునాథ స్వామి సాయినాథ
పంచతత్త్వముల హారతులివిగో పండరినాథ

బ్రహ్మాండమ్ముమను సృష్టించెనుగా బాబా మాకై స్వామి నీవే మాకై
కృపామయుండె నా స్వామి అని తుకారాము పాడే
చేకొనవయ్య హారతులివిగో సద్గురునాథ స్వామి సాయినాథ
పంచతత్త్వముల హారతులివిగో పండరినాథ

హారతి జ్ఞానరాజా మహా కైవల్యతేజ
సేవించుచుండిరంత సాధు సంత భక్తులంత
హారతి జ్ఞానరాజా మహా కైవల్యతేజ
పాండురంగడే వెలిసే ఇలజ్ఞానమ్ము తెలుప

హారతి జ్ఞానరాజా

గోపికలే నిలిచే ఘన హారతులివ్వ
నారద తుంబురులే శ్రావ్యగానాలు పాడె
హారతి జ్ఞానరాజా మహా కైవల్యతేజ
సేవించుచుండిరంత మనసానందమొంద
హారతి జ్ఞానరాజా

ఈ సృష్టి మర్మమేలె విశ్వబ్రహ్మవయ్య రామకృష్ణసాయి కనికరించుమయ్య

హారతి జ్ఞానరాజా మహా కైవల్యతేజ

సేవించుచుండిరంత సాధు సంత భక్తులంత

హారతి జ్ఞానరాజా

**హారతి తుకారాయా**

స్వామి సద్గురురాయా సత్ చిదానందమూర్తి శరణము సాయిమూర్తి

హారతి తుకారాయా

రామమహిమ తేలె రాళ్ళసంద్రమెటులో అటుల కాచినావె దివ్య అభంగములనె

హారతి తుకారాయా

స్వామి సద్గురురాయా సత్ చిదానందమూర్తి శరణము సాయిమూర్తి

హారతి తుకారాయా

పరబ్రహ్మనీవే స్వామి మహిమావతారా రామేశ్వరుడు వేడే నిను శరణమ్మలంటు

హారతి తుకారాయా

స్వామి సద్గురురాయా సత్ చిదానందమూర్తి శరణము సాయిమూర్తి

హారతి తుకారాయా

జయ జయ సాయినాథ రామ శయనించు మందిరమందు
జయ జయ సాయినాథ రామ శయనించు సుఃఖముగ స్వామి
ప్రియమారా ఇచ్చితిమి మా సాయకి షేజారతి

జయ జయ సాయినాథ రామ శయనించు మందిరమందు
రంజిల్లునయ్య మామది అంత మధుర వచనముల నీదు పలుకుల (౨, 2)

వ్యాధుల బాధల తీర్చెదవయ్య నీ నిజ భక్తుల కనికరముంచి (౨, 2)
ఆపదలందున అభయమునీపై ఆశ్రయమొసగి లాలించెదవు (౨, 2)

ఆలసిపోయె నీ దేహమంత నీ భక్తుల బాధలు తీర్చగ

జయ జయ సాయినాథ రామ శయనించు మందిరమందు
ప్రియమారా ఇచ్చితిమి మా సాయకి షేజారతి
జయ జయ సాయినాథ రామ శయనించు సుఃఖముగ స్వామి
క్షమాశయనమే నీదుసెయ్య సుందరముగ పుష్పాలకూర్చితిమి(౨, 2)

సేవించగ నిను చేరితిరయ్య నిను దర్శించగ వేడితిరయ్య(౨, 2)
పంచప్రాణముల వత్తులు చేసి పంచ హారతులు ఇచ్చితిరయ్య(౨, 2)

సుగంధ పరిమళ భరితమాయె నీ భక్తకోటి ఆ సేవలు

జయ జయ సాయినాథ రామ శయనించు మందిరమందు
ప్రియమారా ఇచ్చితిమి మా సాయకి షేజారతి
జయ జయ సాయినాథ రామ శయనించు సుఃఖముగ స్వామి
నీచరణమ్ములె వీడగబోవ మా మది నొచ్చెను మరి మరి స్వామి(౨, 2)
అనుమతి వేడితి స్వీకరించి నీ ప్రసాదమున నివాసమేగ(౨, 2)
తెలవారక మునురే తిరిగొచ్చి నీ చరణమ్ముల వ్రాలెదమయ్య(౨, 2)
సుప్రభాతమ్ నీ సేవ చేయగ శుభములు మాకు కలుగునయ

జయ జయ సాయినాథ రామ శయనించు మందిరమందు
ప్రియమారా ఇచ్చితిమి మా సాయకి షేజారతి

జయ జయ సాయినాథ రామ శయనించు సుఃఖముగ స్వామి
నిదురించు మా స్వామి సుఃఖముగ నీవయ్య బాబా సాయి రామయ్య
చిన్మయరూప ఏకాంతముగ నిదురించుము ఈశ
వైరాగ్యమనే కుంచెను తుడిచి శుచిగా చేసితిమి భవనము శుచిగా ఉంచితిమి
ప్రేమగ మనసున భక్తి జలముమను చుట్టూ జల్లితిమి

నిదురించు మా స్వామి సుఃఖముగ నీవయ్య బాబా సాయి రామయ్య
చిన్మయరూప ఏకాంతముగ నిదురించుము ఈశ

నవవిధ భక్తి పానుపున శయనించుము స్వామి, స్వామి సాయిబాబా
జ్ఞాన జ్యోతియే దివ్వెగ వెలదా శయ్యను నిదురించు
నిదురించు మా స్వామి సుఃఖముగ నీవయ్య బాబా సాయి రామయ్య
చిన్మయరూప ఏకాంతముగ నిదురించుము ఈశ

సద్భావమనే పువ్వులనే సుఃఖ పాన్పున పరచితిమి, బాబా పాన్పున పరచితిమి
భక్తిశ్రద్ధలను పానుపు చుట్టూ ఆలంకరించితిమి

నిదురించు మా స్వామి సుఃఖముగ నీవయ్య బాబా సాయి రామయ్య
చిన్మయరూప ఏకాంతముగ నిదురించుము ఈశ

ద్వైతక వాటము భంధన చేసి తెరలను దించితిమి, బాబా తెరలను దించితిమి
మనసుల చెడుల ముడులే తొలగె సుఃఖముగ శయనించు
నిదురించు మా స్వామి సుఃఖముగ నీవయ్య బాబా సాయి రామయ్య
చిన్మయరూప ఏకాంతముగ నిదురించుము ఈశ

ఆశాకోరిక మోహావేశములన్ని వదలివవి, బాబా అన్ని వదలినవి
దయ క్షమ శాంతి నిను సేవించక వేచినవి
నిదురించు మా స్వామి సుఃఖముగ నీవయ్య బాబా సాయి రామయ్య
చిన్మయరూప ఏకాంతముగ నిదురించుము ఈశ

నిష్కామమనే శాలువ పరచి పవలింపగ జేసి, బాబా పవలింపగ జేసి
సుఃఖముగ నీవే నిదురించవయ స్వామి సాయినాథ
నిదురించు మా స్వామి సుఃఖముగ నీవయ్య బాబా సాయి రామయ్య
చిన్మయరూప ఏకాంతముగ నిదురించుము ఈశ

శ్రీ సత్ చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కీ జై
శ్రీ గురుదేవ దత్త
దొరికేనయ్య సాయీశ నీ ప్రసాదమ్మే మాయీశ
మా జన్మ ధన్యమాయే కోరికలే వేరే మాకు
వచ్చెదమయ్య సాయీశ సుఃఖ నిదురను పొమ్మా పరమేశ
మా జన్మ ధన్యమాయే కోరికలే వేరే మాకు
దర్శన భాగ్యము నిమ్మా తిరిగి వేకువలోనే స్వామి
మా జన్మ ధన్యమాయే కోరికలే వేరే మాకు
సాయిరామ సాయిరామ సద్గురు దేవ సాయ సద్గురు దేవ
సుఃఖముగ నీవు శయనించ వయ సాయీ దేవ
తలచిన చాలు తొలగింతు వయ కష్టములెల్ల, మా కష్టములెల్ల

ఆపద్బాంధవ స్వామి సాయి హాయిగ నిదురించు

సాయిరామ సాయిరామ సద్గురు దేవ సాయ సద్గురు దేవ

సుఃఖముగ నీవు శయనించ వయ సాయీ దేవ

తీర్చగలేము నీ ఋణములనే సాయి గోపాలా, దేవ సాయి గోపాలా

భాగ్యము నీవే బంగరు తండ్రి హాయిగ నిదురించు

ప్రభో సాయి లేచెదమయ్య వేకువ ఝామునే, స్వామి వేకువ ఝామునే

నీ సుభ దర్శనమొసగుము స్వామి మమ్ముకలనేలగనే

సాయిరామ సాయిరామ సద్గురు దేవ సాయ సద్గురు దేవ

సుఃఖముగ నీవు శయనించ వయ సాయీ దేవ

శ్రీ సత్ చిదానంద సద్గురి సాయినాథ్ మహారాజ్ కీ జై

రాజాధి రాజ యోగిరాజ పరబ్రహ్మ సాయినాథ్ మహారాజ్ కీ జై

శ్రీ సత్ చిదానంద సద్గురి సాయినాథ్ మహారాజ్ కీ జై||

